## ఉదయం 9 దాటితే భానుడు భగభగ..

హైదరాబాద్,రాష్ట్రంలో ఎండలు దంచి కొడుతున్నాయి. మార్చిలో మధ్యనే మాడ పగిలేలా పెరుగుతున్నాయి. రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం మధ్యాహ్నం నుంచి తీవ్ర వడగాలులు వీస్తున్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండ దంచి కొడుతున్నది. మధ్యాహ్నం వేళ ఉక్కపోత తీవ్ర ఇబ్బంది పెడుతున్నది. ఉదయం 9 దాటితే భానుడు భగభగ మండుత ప్రజల ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.ఎల్నినో ప్రభావంతో మార్చిలోనే రికార్డుస్థాయి రికార్డులు నమోదు కావడం ఇదే మొదటిసారి అని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వచ్చే వారం ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజా లు జాగ్రత్తగా ఉండాలని. హైదరాబాద్‌లో బుధవారం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. ఈ నెల ముగిసేసరికే 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ అధికారులు. బోర్డుపై సిగ్నల్ల వద్ద ద్విచక్ర వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :28 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 16-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## రేవంత్ రూలింగ్‌కు వంద రోజులు



హైదరాబాద్, కేసీఆర్ ఉన్నంత కాలం సీఎంగా ఉంటారన్న అంచనాలను బద్దలు కొట్టి సీఎం అయిన రేవంత్ రెడ్డి వంద రోజుల పాలన పూర్తి చేసుకున్నారు. డిసెంబరు 7న హైదరాబాద్‌లోని ఎల్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, పాలనా పగ్గాలు చేపట్టిన ఎనుముల రెడ్డి ఇటు ప్రభుత్వం లోనూ, అటు పార్టీలోనూ తనదైన శైలిలో ముందుకెళుతున్నారు. ఆయన సారథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే... మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు పథకాలను అమల్లోకి తెచ్చింది. వీటితోపాటు రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా ఇందిరమ్మ ఇండ్లకు అంకురార్పణ చేసింది. ఆరు గ్యారెంటీల పరిధిలో ఉన్న 13 అంశాలకు సంబంధించి ఐదింటిని చేశామని ప్రకటించారు. మిగిలిన 8 విధానపరమైన నిర్ణయాలు తీసుకుని, నిధులు కేటాయించాల్సి ఉంది. వంద రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా పథకాల లబ్దిదారుల ఎంపిక చేపట్టింది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 29,384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం. నిజానికి గతంలోనే వీరి ఎంపిక ప్రక్రియ పూర్తయింది. నియామక పత్రాలు మాత్రం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనపై విజిలెన్స్ విచారణను నిరూపిస్తోంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సందర్భంగా పెట్టుబడులను ఆకర్షించడంలో గట్టి ప్రయత్నమే చేశారు. అనేక నిర్ణయాలు శరవేగంగా తీసుకున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ. గొర్రెల పంపిణీ పథకం, చేప పిల్లల పెంపకం పథకాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశం. ధరణి పోర్టల్ ఏజెన్సీపై విచారణ. మిషన్ భగీరథ విలేజ్ లెవల్ ఇంట్రా పైపులైన్లు, గ్రామాల్లో పనులపై విచారణ. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ అధికారుల పాత్రపై విచారణ. వాణిజ్య పన్నుల శాఖ పరిధిలో రూ. వందల కోట్లకుపైగా వ్యాట్ ఎగవేత. వంటి వాటిపై విచారణలు చేస్తున్నారు. వంద రోజుల పాలన పూర్తిగా లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సాగింది.

## బీజేపీకి షాక్.. మాజీ సీఎం యడియూరప్పపై పోక్సో కేసు



న్యూఢిల్లీ, లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. బీజేపీకి షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నేత, కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప(81)పై సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో లైంగిక వేధింపుల కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికపై ఆయన లైంగిక దాడి చేశారంటూ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిబ్రవరి 2న తన కుమార్తెను లైంగికంగా వేధించాడని బాధితురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొంది.కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప వయసు 81 ఏళ్లు. ఆయన లైంగికంగా వేధించారని చెప్తున్న బాధితురాలి వయసు 17 ఏళ్లు. పోక్సో చట్టంలోని సెక్షన్ 8తో పాటు.. ఐపీసీ సెక్షన్ 354A నమోదు చేశారు. ఓ లైంగిక వేధింపుల కేసులో యడియూరప్ప సాయం తీసుకునేందుకు తల్లికూతురు వెళ్లగా.. యడ్డీ కూడా తమ కూతురిపై వేధింపులకు పాల్పడ్డాడని తల్లి ఆరోపిస్తోంది. ఫిబ్రవరి 2వ తేదీన ఆ ఘటన జరిగినట్టు చెప్తోంది. సహాయం కోసం ఆయనను ఆశ్రయిస్తే.. తన కూతురిని బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. పోక్సో చట్టం కింద నేరం రుజువైతే మినిమం మూడేళ్ల జైలు శిక్ష పడుతుంది.కాగా.. ఈ ఆరోపణలపై యడియూరప్ప, ఆయన కుటుంబ సభ్యులు ఇంకా స్పందించలేదు. కానీ యడ్డీ కార్యాలయం ఈ ఆరోపణలను ఖండించింది. గతంలోనూ వాళ్లు పలువురిపై ఇలాంటి ఆరోపణలు చేశారని, ఇప్పటి వరకూ ఇలా 53 ఫిర్యాదులు చేశారని చెబుతూ ఒక లిస్ట్ ను విడుదల చేసింది. నాలుగుసార్లు కర్ణాటక సీఎంగా పనిచేసిన యడియూరప్ప.. సీఎం పదవిని వీడాక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. గతేడాది నవంబర్ లో ఆ బాధ్యతలను ఆయన కుమారుడైన విజయేంద్ర అప్పగించడంతో.. ఆయన ప్రస్తుతం బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా ఉన్నారు.

## తమది ప్రజాప్రభుత్వం..గడీల పాలన కాదు



హైదరాబాద్,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండెమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. తమపార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధమవుతు న్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. మున్ముందు ప్రజాసంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడతామని పొంగులేటి చెప్పారు. తమది ప్రజాప్రభుత్వమని, గడీల ప్రభుత్వం కాదన్నారు.

## కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం




కరీంనగర్,మార్చి15: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చిందని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరీ సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. మొత్తం కాళేశ్వరం సర్వనాశనం అయినా కెసిఆర్‌లో చలనం రాదన్నారు. కెసిఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సాంకేతిక విప్లవాన్ని వ్యవసాయంలో సృష్టించాలని డిగ్రీ వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. నిరుద్యోగం పెరిగి అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని, వ్యవసాయంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని, మహిళలుగా క్షేత్ర స్థాయిలో మరింత రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ మండలంలోని ముగ్ధంపూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో వెనకబడిన తరగతుల నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు శంఖుస్థాపన చేశారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీ విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. కాలేజీని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంజూరు చేయించారని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, ఇక్కడ డంప్ యార్డు ఉండేదని, కాలేజీ నిర్మిస్తున్నామని, ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి నిరంతర పక్రియ అని, ఇది అవసరమని, వ్యవసాయ కాలేజీలో వినూత్న పద్దతులు రావాలని పిలుపునిచ్చారు. కాలేజీ దారికి సహకరించాలని, ఆ తరువాతనే పని ప్రారంభించాలని, అగ్రికల్చర్ రైతు బిడ్డగా ఇక్కడికి కాలేజీ రావడం సంతోషంగా ఉందని, మార్క్‌ఫెడ్ చైర్మన్ గా చేసానని, వ్యవసాయం మీద అవగాహన ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అగ్రికల్చర్ మహిళా కాలేజీలో చదివే విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. నాలెడ్జ్ లేకుండా చదివితే లాభం లేదని, ఫీల్డ్ ఎక్స్ పీరియన్స్ ఉండాలని, వ్యవసాయం మీద అవగాహన ఉండాలని, తక్కువ నీళ్లతో పంటను పండించే పద్దతులుతో వినూత్న వ్యవసాయాన్ని సృష్టించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు, వ్యవసాయ విద్యార్థులు మారాలని పొన్నం సూచించారు. ఇక్కడ చదువుకొని రైతులకు ఎంతగానో ఉపయోగపడాలని, సెప్టెంబర్ లో వర్షాలు లేకపోవడంతోనే కరువు ఏర్పడిందని, దానికి ఎవరు బాధ్యులు కాదని, కొంత మంది కాంగ్రెస్ కరువు తెచ్చింది అనడం సబబం కాదని హితువు పలికారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెచ్చిన కరువు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి సైదులు, జడ్పిటిసి, ఎంపిటిసి ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### బిఎస్పీ గెలుపునకు కృషి చేస్తాం: గువ్వలా

నాగర్ కర్నూల్,మార్చి15: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాగర్ కర్నూల్ టికెట్ బీఎస్పీకి ఇవ్వడాన్ని స్వాగతి స్తున్నామని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ నిర్ణయాన్ని శిరసా వహిస్తూ బీఎస్పీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పోటీ చేయనున్నాయి. ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయిం చాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు.

## ప్రతిపక్షాలను వేధించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



సంగారెడ్డి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను గాలికొదిలేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు (హరీష్‌రావు) అన్నారు. గ్రామాల్లో తాగు నీరు రావడం లేదని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ప్రజలకు సేవ చేయడం కంటే ప్రతిపక్షాలను వేధించడమే కాంగ్రెస్ పార్టీ పనిగాపెట్టుకున్నదని. కాంగ్రెస్‌లో చేరకుంటే అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టి ఎమ్మెల్యేలను గుంజుకునే ప్రయశిస్తున్నారని.బెరించి లొంగదీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని అనుకుంటున్నారని. తమ పార్టీ నాయకుల మెడపై కత్తిపెట్టి కాంగ్రెస్‌లోకి రావాలని బెదిరిస్తున్నారని. బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న పోలీసులు గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. విపక్ష నేతలను ఏదోరకంగా జైలుకు పంపాలని చూస్తున్నారని. ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకుండా ఎమ్మెల్యే సోదరుడిని ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడు కేసులు పెట్టారని.. వాటిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష వేస్తామని హెచ్చరించారు. 2011-12లో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే క్వారీ లీజుకు తీసుకున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్వారీకి సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పారు. మేం తప్పు చేసినట్లయితే జరిమానా విధించబడింది. బెదిరింపులకు బయపడలేదని, ప్రజా కోర్టులో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలపై కేసులు పెడుతున్నారు.

## కొందరు వస్తున్నారు.. మరికొందరిని తెస్తున్నారు..!



హైదరాబాద్,పార్లమెంటు ఎన్నికలకు సమయం చేరవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో కొత్త పోకడలు కనిపిస్తున్నాయి. కొందరు నేతలు తమంతట తామే పార్టీలు మారేందుకు బయటకు వస్తున్నారు. అయితే.. మరికొందరు మాత్రం వేచి చూస్తున్నారు. ఇలా వేచి చూస్తున్న వారిని పార్టీలే చొరవ తీసుకుని మరీ కాలిసి.. పార్టీలో చేర్చుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. అంటే.. ఒకరకంగా.. ఇప్పుడు కొందరు తమంతట తామే వస్తుండగా.. మరికొందరిని నాయకులే వెళ్లి తీసుకువస్తున్నారు.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి.. బీజేపీ నేతను పార్టీలో చేరాలని ఆహ్వానించడం రాజకీయాల్లో చర్చకు దారితీసింది. బీజేపీ సీనియర్ నేత జితేందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం ఆశించి జితేందర్ రెడ్డి భంగపడ్డారు. ఈ టిక్కెట్‌ను మాజీ మంత్రి డీకే అరుణకు కేటాయించారు. దీంతో జితేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఈ విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా ఇలాంటి వారి విషయంలో జాప్యం చేయడం మంచిది కాదని అనుకుందో ఏమో.. వెంటనే ఇలాంటి వారి ఇళ్లకు వెళ్లి మరీ.. ఆహ్వానాలు అందిస్తోంది. వచ్చేయండి మేం చూసుకుంటాం.. అంటూ భరోసా ఇస్తున్నారు. ఇలానే జితేందర్‌రెడ్డి ఇంటికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.దీంతో లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి జితేందర్ కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీ అయినట్టే న‌ని కోరింది. బీజేపీ రెండో జాబితాను బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఇందులో మహబూబ్ నగర్ ను డీకే అరుణకు కేటాయించింది. జితేందర్ రెడ్డి కూడా ఈ స్థానం నుంచి పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నారు. 2014లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఆయన గెలిచారు. ఇక, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు వ్యవహారంపైనా కాంగ్రెస్ దృష్టి పెట్టినట్టు సమాచారం. ఆయనకు గెలిచే అవకాశం ఉందని హస్తం నేతలు నిరూపించారు. ఈనేపథ్యంలో ఆయనను కూడా చేర్చుకుంటే ఒక సీటు రిజర్వ్ అయినట్టేనని అంటున్నారు.

## సంపాదకీయం

శనివారం 16-03-2024

# "యాత్రికుడు"


"యాత్రికుడు"జమ్మూ-కాశ్మీర్‌కు 370వ అధికరణాన్ని రాజ్యాంగం నుంచి తొలగించిన అయిదేండ్లకు లేదా ప్రధానమంత్రికి కాశ్మీర్‌లో నివాసం తీరిక దొరికింది. కానీ, ఎన్నికలు జరిగిన అన్ని రాష్ట్రాల్లో కాలికి బలపం కట్టుకొని మరీ ఆయన ప్రచారం చేశారు. రామ మందిర ప్రతిష్ఠకు ముందైతే, దేశంలో అనేక దేవాలయాల్లో ఆయన ఆలయ సేవ చేశారు. నిద్రలు చేశారు. వీటన్నిటిని గమనిస్తున్నవారు, ఆయన దేశానికి ప్రధానమంత్రి, ప్రధాన అర్చకుడు అని చెవులు కొరుకున్నారు కూడా. అంతే కాదు మోదీ ద్వారక శిథిలాలు ఉన్న సముద్రభాగంలో కూర్చుని రెండు నెమలీకలు సమర్పించి దృశ్యాన్ని ప్రపంచంతో పంచుకున్నారు. అస్సాంలో ఏనుగు అంబారీ ఎక్కి ఊరేగే సరదా సమయమూ ఉంది. కానీ, మే నుంచి ఇప్పటికీ రావణకాష్టంలా మండుతున్న మణిపూర్‌లో ప్రజలకు ఊరట కలిగించాలన్న సోయే ఇప్పటికీ పెద్దసారుకు లేకపోయే. నిన్న కాక మొన్న ప్రధాని కాశ్మీర్ పర్యటన కూడా అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యే సాగింది. అసలు జనం వస్తారో రారోనన్న సందిగ్ధంలో ప్రభుత్వోద్యోగులందర్నీ ర్యాలీకి విధిగా హాజరు కావాలని హుకుం జారీ చేశారు. ఇలా ఏర్పాటుచేసిన ప్రేక్షకుల ముందు మోడీ అనర్గళ ఉపన్యాసమంతా పూర్వ ప్రభుత్వాలు కాశ్మీర్‌ను మోసగించాయంటూ దుమ్మెత్తిపోశారు. ఆయనంటున్న ఆ గత ప్రభుత్వాల్లో వీరి ఎన్‌డీఏ-1 ప్రభుత్వం కూడా ఉందన్న సంగతి ప్రధాని మరిచారా లేకపోతే కావాలనే అన్నారా? మిగిలిన గీతల జాబితా చిన్నవి చేస్తేనే గదా తన 'గీత' పెరిగేది!గత ప్రభుత్వాల సంగతి సరే... కానీ, మీరొచ్చిన ఈ పదేండ్ల కాలంలో, 370వ అధికరణం రద్దు తరవాత పరిస్థితి ఏ మేరకు మెరుగుపడిరదో చెప్పాల్సింది పోయి.. గతప్రభుత్వాలను ఎంతకాలం ఇలా నిందిస్తూ కూర్చుంటారా? 370వ అధికరణాన్ని రద్దు బిల్లు ప్రవేశపెట్టినప్పుడే అభివృద్ధి కుంటుపడినందువల్లే కాశ్మీర్‌లో భూముల ధరలు చాలా తక్కువగా ఉన్నాయన్న అమిత్ షా వ్యాఖ్యల వెనుక అనుంగ మిత్రుల ప్రయోజనాలున్నాయన్న విషయం ఆలస్యంగా బోధపడింది. రోడ్డు వెడల్పు పేరుతో యాపిల్ తోట ధ్వంసం చేస్తూ రైతులను వారి భూములకు దూరం చేసే కుట్ర. నూతన కాశ్మీర్ అవతరిస్తుందన్న ప్రచారం ఆచరణలో ఎక్కడకు పోయినట్టు? పోనీ శాంతి భద్రతల పరిస్థితి ఏమైనా మెరుగైందా అంటే అదీ లేదు. మోడీ కాశ్మీర్ పర్యటనలో గత ప్రభుత్వాన్ని నిందించడంతోనే సరిపెట్టుకున్నారు తప్ప కాశ్మీర్ ప్రజలకు ఏం ఒరగబెట్టారో మాత్రం చెప్పలేదు.నిన్నటి అస్సాం పర్యటనలో సైతం కెమెరా భుజాన వేసుకొని ఒక టూరిస్టులా ఫొటోలు తీస్తూ, ఏనుగులకు చెరుకు గడలు తినిపిస్తూ పోజులిస్తూ ఆహ్లాదకరంగా సాగింది. అనుకుంటాం కానీ, దృశ్యం చాలా ప్రభావం చూపుతుంది. మంచో చెడో ఒక సందేశాన్ని ఇస్తుంది. వీక్షకుల మనసులో అది చెరగని ముద్రను వేస్తుంది. సరిగ్గా అదే పాయింట్‌ను పట్టుకున్నారు ప్రధాని. అందులో భాగంగానే ఆయన వేషాలుంటాయి. భాషలుంటాయి. విదేశీ పర్యటనల సంగతి సరేసరి.ప్రధానంటేనే ఎన్నో రాచకార్యాలు, ఎంతో పనిఒత్తిడి ఉంటుంది. పైగా, ఎన్నికలు సమీపిస్తున్నందున, రాజకీయమైన పనిభారం కూడా ఆయన మీద ఎక్కువగానే ఉంటుంది. వీటన్నిటి మధ్య ఆయన ద్వారక సందర్శన చేశారంటే, అటు స్వామికార్యం ఇటు స్వకార్యం లేకుండా ఉంటుందంటే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఈ మధ్య మోడీ ఎక్కడికి ఏ అధికారిక, రాజకీయ పేజీనా, అక్కడికి సమీపంలోని గుడులు గోపురాల చూపు ప్రదక్షిణ చేస్తున్నారు. మోడీ తమ పార్టీ బలాన్ని 370కి పెంచుకునే మహాకార్యంలో ఉన్నారు. ద్వారక సందర్శనతో సహా అన్ని ఆలయాలూ ఆ మహాకార్యంలో భాగాలే. కాబట్టి ఆయన ప్రతిక్షణమూ, ప్రతిచర్యా అతి జాగ్రత్తగా ముందస్తు రూపకల్పనతో, నిర్దిష్ట లక్ష్యంతో నిర్మితమవుతుంది.ఇప్పటికీ జమ్మూ-కాశ్మీర్ వాక్ స్వాతంత్ర్యం, ప్రకటన స్వేచ్ఛ మీద అనేక ఆంక్షలున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా "జాగ్రత్త"గా మసులుకోవాలని, ఇండ్ల నుంచి బయటకు రాకూడదని అధికారులు కట్టడి చేశారంటే ఏ మాత్రం స్వేచ్ఛ ఉందో అర్థం చేసుకోవచ్చు. లడాఖ్‌లో ఏర్పాటు రాష్ట్ర ప్రతిపత్తి, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చడం కోసం ఏర్పాటు చేసిన ఉపసంఘానికి, కేంద్రానికి మధ్య చర్చలు విఫలమయ్యాయి. జనం ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత వాంగ్ చుక్ మూడు వారాల నిరాహార దీక్ష. అవసరమైతే ఆమరణ దీక్షకు సిద్ధమంటున్నారు. ఒకే ఒక్క లోక్‌సభ సీటు ఉన్న లడాఖ్‌లో వచ్చే సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలన్న ఆలోచనలో ఆ ప్రాంత ప్రజలున్నారు. ఐదేండ్లుగా కాశ్మీర్‌లో ముస్లింల మత నాయకుడు మిర్వైజ్ ఉమర్ ఫారూఖ్ గృహ నిర్బంధంలో ఉన్నారు. ఆయనకు తీవ్రవాదుల నుంచి ముప్పు ఉందని ప్రభుత్వ అధికారులు హైకోర్టుకు తెలిపారు. అంటే తీవ్రవాదం బెడద మాయమైందన్న ప్రచారం అంతా డొల్లనని ప్రత్యేకంగా చెప్పాలా! పెరిగిన ఉగ్రవాదాన్ని ముస్లిం మతంతో ముడిపెట్టడం సంఘ్‌పరివార్‌కు వెన్నతో పెట్టిన విద్య కదా!

# బిజెపి పొత్తు ప్రమాదకరం



అమరావతి,రాష్ట్రానికి వినాశకరమైన ఎన్నికల పొత్తు పొడిచింది. తెలిసి తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపి కొరివిని నెత్తిమీద పెట్టుకున్నాయి. తాత్కాలిక వెచ్చదనం కోసం ధృతరాష్ట్ర కౌగిలిలోకి చేరాయి. బిజెపితో పొత్తు కోసం తెలుగుదేశం వెంపర్లాడిన తీరు, ఒక్క శాతం ఓట్లు లేని పార్టీతో నలభైకి పైగా ఓట్ల బలం వున్న పార్టీ నేత ప్రాధేయపడుతూ, ఢిల్లీలో పడిగాపులు కాయడం చూస్తుంటే 'అన్న' గారి ఆత్మే కాదు, ఆంధ్రుల అంతరాత్మ తీవ్ర ఆవేదనకు గురవుతోంది. ఎత్తులు, పొత్తులు రాజకీయాల్లో కొత్త కాదు. కానీ పొత్తులకు ఒక విధానం, లక్ష్యం వుండాలి కదా! టిడిపి, జనసేన ఏ విధానం, ఏ లక్ష్యం కోసం బిజెపితో పొత్తుకు సిద్ధమైంది? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికా? విభజన చట్టం హామీల సాధనకా? లేదు దేశాభివృద్ధికా? ఢిల్లీ ప్రభువుల ముందు టిడిపి, జనసేన ఎందుకు మోకరిల్లుతున్నాయి? సయోధ్య కోసం వచ్చిన వారిపట్ల ఢిల్లీ బిజెపి నేతల ఆ చులకన భావమేమిటీ? రెండు పార్టీల నేతలను మూడు రోజులు పడిగాపులు కాసేటట్లు చేయడమేమిటీ? పొత్తులపై బిజెపి ఏకపక్షంగా ప్రకటన చేయడమేమిటీ? తెలుగుదేశానికి ఈ పరిణామం అనివార్యమా, అవకాశవాద ఫలితమా? సింహం సింగిల్‌గా వస్తుందని సినిమా డైలాగులు చెబుతున్న వైసిపి కూడా కేంద్రంతో లోపాయికారి పొత్తులోనే ఈ ఐదు సంవత్సరాలు తరించిందనే విషయం జగమెరిగిన సత్యం కదా!బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు 2014లో కూడా కలిశాయి కదా. అప్పుడులేని ప్రమాదం ఇప్పుడు ఎందుకు అమాయకంగా ఉందని కొందరు అడుగుతున్నారు. చంద్రబాబు మరొక అడుగు ముందుకు వేసి తాను బిజెపికి మద్దతు ఇచ్చిన కాలంలో మత ఘర్షణలే జరగలేదని, ముస్లింల హక్కులను అప్పుడు తాను కాపాడానని ఆత్మవంచన చేసుకుంటున్నారు. 2014కు ముందు బిజెపి అధికారంలో లేదు. రాష్ట్రాన్ని ముక్కలు చేసింది కాంగ్రెస్ అంటే కోపం ఆనాడు ఆంధ్ర ప్రజల్లో ఉంది. బిజెపి అధికారంలోకి వస్తే విభజిత ఆంధ్ర అభివృద్ధికి మేలు జరుగుతుందని ప్రజలను నమ్మించగలిగారు. కానీ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేసిన తర్వాత, ఈ పది సంవత్సరాల్లో దేశంలో జరుగుతున్న మత కలహాలు, రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదాలు చూసిన తర్వాత విజ్ఞత కలిగిన వారు ఈ పొత్తును ఎలా బలపరుస్తారు? కేంద్రం బిజెపి పాలనలో టిడిపి భాగస్వామిగా వున్న కాలంలో 5,417 మత ఘర్షణల కేసులు నమోదయినట్లు కేంద్ర హోంశాఖ 2020లో పార్లమెంట్‌కు తెలిపిన విషయం చంద్రబాబు మరచిపోయినా మత సామరస్యాన్ని కోరుకునే వారు మరవలేరు కదా!'నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసింది. ఆంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీయవద్దు. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఎలా గుణపాఠం చెప్పాలో మాకు బాగా తెలుసు, మీరు మీ మార్గాన్ని సరిదిద్దుకోకపోతే ఆంధ్రప్రదేశ్ నుండి మీ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది' అని 2019 ఫిబ్రవరి 10న ఢిల్లీలో వారికి చంద్రబాబు మోడీని ప్రకటించారు. నల్ల చొక్కా వేసుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఢిల్లీలో ధర్మ పోరాట దీక్ష చేశారు. బిజెపి యేతర 25 పార్టీల సంఘీభావాన్ని ఖచ్చితంగా. ఇందుకు ఒకరోజు ముందు గుంటూరు జిల్లాలో జరిగిన బహిరంగసభలో 'కేంద్రం నిధులు ఇస్తున్నాను బాబు, లోకేష్ కాజేస్తున్నారని, పోలవరం ప్రాజెక్టును ఏటిఎం లాగా వాడేస్తున్నారని' మోడీ ప్రసంగం. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని మోడీని పవన్‌కళ్యాణ్ పదేపదే. నాటి మాటలకు, నేటి పొత్తులకు విశ్వసనీయత వుండాలంటే గడిచిన ఈ ఐదేళ్ళలో మన రాష్ట్రానికి బిజెపి ఏమి మేలు చేసింది...తాను చేసిన తప్పులను సరిదిద్దుకున్నాడో చంద్రబాబు, పాచిన లడ్డూలు మంచి లడ్డూలు ఎలా అయ్యాయో పవన్ కళ్యాణ్, అవినీతి నుండి బాబు, లోకేష్‌లు ఎలా పునీతులయ్యారో మోడీ ప్రజలకు చెప్పాలి. బిజెపి మతోన్మాద పార్టీ అని, దాని కూటమిలో వుండడం దేశానికి ప్రమాదకరమని 2018లో ఎన్‌డిఎ కూటమి నుండి తెలుగుదేశం పార్టీ బయటకు వచ్చింది. ఈ ఐదు సంవత్సరాల్లో బిజెపి మత సామరస్య పార్టీగా, ఎన్‌డిఎ దేశ సంక్షేమ కూటమిగా మారిందని పొత్తుకు సిద్ధమై ఎన్‌డిఎ కూటమిలో చేరుతుందా? ఇరుపక్షాలు జవాబు చెప్పుకోవలసిన ప్రశ్నలు ఇవేకదా!తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందే కేంద్ర పెత్తనానికి వ్యతిరేకంగా. అప్రజాస్వామికంగా ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేస్తే దేశవ్యాప్తంగా పోరాడింది కమ్యూనిస్టులు, ప్రజాస్వామికవాదులు. నాటి నుండి సుమారు 25 సంవత్సరాలు తెలుగుదేశం, కమ్యూనిస్టులు ఎన్నికల్లో కలిసి పనిచేశారు. విధానపరమైన అనేక ప్రాథమిక అంశాల మీద టిడిపి, కమ్యూనిస్టు పార్టీల వైఖరులు వేరైన, రాజ్యాంగంలోని కీలకమైన సమాఖ్య స్ఫూర్తి, లౌకికవాదం, సామాజిక తరగతుల సంక్షేమం అనే లక్ష్యాలు కమ్యూనిస్టులను, టిడిపిని సుదీర్ఘ కాలం కలిపి వుంచాయి. 1991 తర్వాత వచ్చిన ప్రపంచీకరణ విధానాలు ప్రాంతీయ పార్టీల వైఖరులను మార్చివేశాయి. విధానాల స్థానంలో అవకాశవాది పై చెయ్యిబడింది. దీనికి తోడు తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో వచ్చిన మార్పులు మరింతగా మార్చివేశాయి. పార్టీల మధ్య పొత్తులు పెట్టుకోవడానికి, విడిపోవడానికి విధానాలను గాలికి వదిలేసిన పాలక పార్టీలు, అందుకు విరుద్ధంగా సిద్ధాంత ప్రాతిపదికన పనిచేసే కమ్యూనిస్టు పార్టీలను, నేతలను నిందించడం, విమర్శించడం ఫ్యాషన్‌గా మారింది. పాలక పార్టీల అనుకూల మీడియా సంస్థలు ఇందుకు అనుగుణంగా పాడి రాజకీయాలను మరింతగా భ్రష్టుపట్టించాయి. తాము అనుసరించిన అవకాశవాద విధానాలే నేడు ప్రాంతీయ పార్టీల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చివేస్తున్నాయి. కేంద్ర బిజెపి కనుసన్నల్లో వుంటేనేస్థ భవిష్యత్ అనే దీనావకు దిగజార్చాయి. బిజెపి కేవలం రాజకీయ అధికారాన్ని మాత్రమే కోరుకోవడం లేదు. దాని మూల స్థంభాలను ధ్వంసం చేసి మత రాజ్యాన్ని నిర్మించడానికి ఆర్ఎస్ రాజ్యాంగానికి లోబడి ఉంది. అందుకే అది రాజకీయాలు మాత్రమే చేయలేదు. ప్రాంతీయ పార్టీలను మింగివేసి ఏక పార్టీ వ్యవస్థను నిర్మించాలంటే వినాశకరమైన లక్ష్యంతో పని చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత జరిగిన ఈ పది సంవత్సరాలు బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైసిపి చెరో ఐదు సంవత్సరాలు పాలించాయి. ఈ రెండు పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వంతో విడదీయరాని స్నేహంగానే వున్నాయి. పార్లమెంట్‌లో బిజెపి పెట్టిన ప్రతి బిల్లును, ప్రతి నిర్ణయాన్ని ఏ చర్చ లేకుండా బలపరుస్తూ వచ్చాయి. ప్రత్యేక హోదా ఐదు కాదు పది సంవత్సరాలు ఇస్తామని, రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, కేంద్రసంస్థల ఏర్పాటు జరిగి తీర నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో కలిసి మోడీ చెప్పారు. మన సంఖ్యా బలంతో అవసరం లేకుండా ప్రభుత్వం ఏర్పడింది పరిస్థితి వచ్చిందనే సాకుతో వైసిపి ఈ ఐదు సంవత్సరాలు నిస్సిగ్గుగా బిజెపిని అన్ని విషయాల్లో సమర్థించింది. అయినా గత ఐదు, ప్రస్తుత ఐదు సంవత్సరాలు రాష్ట్రాభివృద్ధికి నిధులు ఎందుకు రాలేదు? విభజన చట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు పూర్తిగా ఎందుకు నోచుకోలేదు? రాష్ట్రాల హక్కులను కాలరాసే కేంద్ర నిరంకుశ చర్యలను, మత సామరస్యాన్ని దెబ్బ తీసే మతోన్మాద దుర్మార్గాలను, జాతి సంపదను, ప్రకృతి వనరులకు అప్పగించే వినాశకర విధానాలను పార్లమెంట్‌లో ఎన్‌డిఎ పార్టీల కంటే ఎక్కువగానే వైసిపి, టిడిపి బలపరిచి తమ ప్రభు భక్తిని అనునిత్యం చాటుకున్న బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు ద్రోహం చేస్తూనే వచ్చింది?ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాల అన్యాయం చేసినా కేంద్ర బిజెపి ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజలు ఆలోచించకుండా, ప్రశ్నించకుండా వుండేందుకు టిడిపి, వైసిపి పోటీలు పడి కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. యుద్ధం, సిద్ధం అంటూ ఒకదానిపై ఒకటి రంకెలు వేసుకుంటున్నాయి. దశాబ్దం తర్వాత కూడా రాజధాని లేక, పోలవరం పూర్తికాక, కేంద్ర సంస్థలు ఏ ఒక్కటి జరగకపోయినా బిజెపిని ఎందుకు బలపరుస్తున్నాయి? కేవలం అధికార కాంక్ష, వ్యక్తిగత కేసుల భయం. గత ఎన్నికల ముందు ఏ కారణాలు చెప్పి ఎన్‌డిఎ నుండి బయటకు వచ్చారో అదే కారణాలపై టిడిపి ఈ కాలంలో పోరాడి వుంటే రాష్ట్ర పరిస్థితి, టిడిపి పరిస్థితి ఇంత ఘోరంగా వుండేది కాదు. పోలవరం, రాజధాని నిర్మాణ కేంద్రం నిధులు ఇవ్వకపోయినా, కేంద్రం అండతో మూడు రాజధానుల పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి కొత్త నాటకాన్ని ఐదు సంవత్సరాలు కొనసాగించినా, రాజధాని నిర్మాణం చేపట్టకపోయినా, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తున్నా, ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, చివరకు తనను జైలులో పెట్టడానికి కారణమైనా బిజెపిని ఒక్క మాట కూడా మాట్లాడలేని పరిస్థితిని చంద్రబాబు కొని తెచ్చుకున్నారు. తనను జైలులో పెట్టడంలో కేంద్ర బిజెపి పాత్ర లేదని ఢిల్లీలో చంద్రబాబు ప్రకటించుకోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో తెలుగుదేశం శ్రేణులు ఆలోచించుకోవాలి. డీజల్, పెట్రోల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి, మణిపూర్‌లో ఘోర నరమేధం జరిగింది, బిల్కిస్‌బానో కుటుంబంపై హత్యాచారాలకు ప్రజలు స్వేచ్ఛగా వదిలేసినా, అనేక రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చివేస్తున్నా చంద్రబాబు, టిడిపి కనీసం స్పందించలేని రాజకీయ అనిశ్చితిలోకి చేరుకున్నాయి. దీనికితోడు తనకున్న కొద్దిపాటి ఎంపీల ద్వారా, తన అనుచరులను బిజెపిలో చేర్చుకోవడం ద్వారా బిజెపికి దగ్గరకు కావడానికే ఈ కాలమంతా ప్రయత్నించారు. ఒకనాడు ఢిల్లీలో చక్రం తిప్పే వ్యక్తి బిజెపి నేతల చుట్టూ ప్రదక్షిణలు చేసే స్థాయికి చేరుకున్నారు! బిజెపితో పొత్తు కుదుర్చుకుంటున్న టిడిపి, జనసేనలను విమర్శిస్తున్న వైసిపి...రాష్ట్ర అభివృద్ధికి ఆటంకమైన బిజెపిని మాత్రం ఏమీ మాట్లాడలేదు.ఏ పార్టీతో బిజెపి స్నేహం చేసినా అది కేవలం ఎన్నికలు, అధికారం కోసం మాత్రమే కాదు, దాని దీర్ఘకాలిక లక్ష్యం సాధించుకోవడానికే నన్నది జగమెరిగిన సత్యం. తనతో స్నేహం చేసిన పార్టీలను మింగివేయడం దాని సంస్కృతి. తనతో కలిసి పనిచేసిన శివసేన (బిజెపి కంటే కరుడు కట్టిన హిందూ పార్టీగా ఒకనాడు గుర్తింపు వున్న పార్టీ), అనేక సంవత్సరాలు బీహార్ రాజకీయాలను శాసించిన నితీష్ కుమార్' పార్టీ, తమిళనాడులో అన్నాడిఎంకె...ఇలా ఒకటేమిటి అనేక పార్టీల పరిస్థితి ఏ స్థాయికి చేరిందో, బిజెపి పట్ల ఊగిసలాడిన బిఆర్ఎస్ తెలంగాణలో ఎలా గిలగిల కొట్టుకుంటోందో. ఇన్ని అనుభవాలు కళ్ళ ముందు వున్నా బిజెపితో స్నేహానికే తెలుగుదేశం పార్టీ సిద్ధపడడం స్వయంకృతాపరాధం, ఆత్మహత్యా సదృశ్యం. బిజెపితో టిడిపి, జనసేన స్నేహం కేవలం ఆ పార్టీలకే కాదు. ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు ప్రమాదం. టిడిపి, జనసేనలతో ప్రత్యక్షంగా, వైసిపితో పరోక్షంగా రాష్ట్ర రాజకీయాల్లోకి చొరబడేందుకు బిజెపి ప్రమాదాన్ని చైతన్యవంతమైన ప్రజలు రాజకీయ విజ్ఞతతో తిప్పికొట్టడం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకం.

# అమెరికాలో హిందూఫోబియా పెరుగుతోంది: చట్టసభ ప్రతినిధి థానేదార్



వాషింగ్టన్: అమెరికాలో హిందువులకు వ్యతిరేకంగా దాడులు పెరుగుతున్నట్లు ఆ దేశానికి చెందిన చట్టసభ ప్రతినిధి థానేదార్ తెలిపారు. హిందూఫోబియాకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ఈ దేశంలో ద్వేషానికి చోటు లేదని ఆయన అన్నారు. బుధవారం క్యాపిటల్ హిల్‌లో కొన్ని హిందూ గ్రూపులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హిందువుల పట్ల జరుగుతున్న విద్వేష నేరాలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయాలపై దాడులు పెరుగుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులను కూడా టార్గెట్ చేస్తున్నారని, అందుకే హిందూ కాకస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు థానేదార్ తెలిపారు.అమెరికా కాంగ్రెస్ చరిత్రలో తొలిసారి హిందూ కాకస్ ఏర్పడిందని, మతస్వేచ్ఛ ఉండాలన్న ఉద్దేశంతో ఆ కాకస్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మత వ్యతిరేకత, ద్వేషంపై ఫైట్ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికాలో ద్వేషం ఉండవద్దు అని, మతపరమైన హక్కులను గౌరవించాలన్నారు. కాలేజీ క్యాంపస్‌ల్లో ఎక్కువ శాతం హిందూ వ్యతిరేక దాడులు జరుగుతున్న హిందూ అమెరికన్ ఫౌండేషన్ నేత సుహాగ్ శుక్లా తెలిపారు. గడిచిన రెండేళ్లలో హిందూ వ్యతిరేక దాడుల సంఖ్య పెరిగిందన్నారు. ఖలిస్తానీ దాడులు కూడా పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు.

### 18 ఓటిటి ప్లాట్‌ఫామ్‌లపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ, కేంద్ర ప్రభుత్వం 18 ఓటిటి ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఈ ఎ÷-లాట్‌ఫామ్స్‌కి హెచ్చరికలు జారీ చేసింది. అశ్లీల కంటెంట్‌ని తొలగించాలని ఆదేశించింది. అయినా స్పందించకపోవడం వల్ల ఇప్పుడు వేటు వేసింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మార్చి 12వ తేదీనే ఈ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి

న్యూఢిల్లీ,వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం ÷ూ పేరును ÷ుగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించార. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి 'టిజిగా మార్పుచేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి. అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులపై భారం పడకుండా రవాణాశాఖ ఆ విధంగా వ్యవహరించింది. తెలంగాణలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. ఇప్పటివరకూ టీఎస్ పేరిట రిజిస్ట్రేషన్ జరగగా.. ఇకనుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాల నెంబర్ ప్లేట్లపై 'టిజి'గా మార్చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాహన రిజిస్ట్రేషన్లో టిఎస్ బదులు టిజి ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# పార్టీలకు అనుగుణంగా వాహనాలు

చెన్నై, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీ నాయకులంతా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నాయకుల కోసం వాణిజ్య నగరమైన కోయంబత్తూరులో సకల సదుపాయాలతో హైటెక్ ప్రచార వాహనాలు తయారవుతున్నాయి. ఏ పార్టీకి అనుగుణంగా వాహనాలను సిద్ధం చేసే పనిలో కంట్రాక్టర్లు బిజీగా ఉన్నారు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు సంస్థ ప్రధాన పార్టీల నాయకుల కోసం ప్రచార వాహనాల తయారీ కాంట్రాక్టును పొంది వాటిని ముమ్మరంగా తయారు చేస్తోంది. ఆయా పార్టీల నేతల సూచనలు, సలహాల మేరకు వాహనాలు రూపుదిద్దుకుంటున్నాయి.ఈ సంస్థ గతంలో రాజీవ్‌గాంధీ, కరుణానిధి, జయలలిత, డీఎండీకే చీఫ్ విజయకాంత్, కేరళ సీఎం కరుణాకరన్ తదితర నాయకుల కోసం ప్రచార వాహనాలను రూపొందించింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల సమీపిస్తుండటంతో ఆ సంస్థ పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల కోసం ప్రచార వాహనాలను తయారు చేస్తోంది. ఐదు దశాబ్దాలకు పైగా ఈ సంస్థ ప్రచార వాహనాలను తయారు చేస్తోందని వారు చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ నేతలు, ప్రముఖులకు తమ సంస్థ 95 శాతం దాకా ప్రచార వాహనాలను తయారు చేసిందన్నారు. రాష్ట్రంలోని నాయకులే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన నాయకుల కోసం ప్రచార వాహనాలు తయారు చేస్తున్నామని వివరించారు. రాజకీయ నాయకుల అవసరాలకు తగినట్టు ప్రచార వాహనాలు తయారు చేసి అందిస్తున్నామని చెప్పారు. తమ ఇళ్లలో ఉన్నట్లు ప్రచార వాహనంలో సదుపాయాలు ఉండేటట్లు తయారు చేయమని కోరుతున్నారని చెప్పారు. అందుకు తగినట్టే సోఫా, టాయ్‌లెట్, ఎల్‌ఈడీ లైట్లు, ఏసి తదితర సదుపాయాలతో ప్రచార వాహనాలను డెలివరీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం నాయకులంతా కొత్త సాంకేతిక పద్ధతులతో కూడిన ప్రచార వాహనాలను ఇష్టపడుతున్నారని, ఆ ప్రకారం చుట్టూ తిరిగే కుర్చీ, మీట నొక్కగానే ప్రచార వాహనంపై తెరచుకునే విశాలమైన పైకప్పు, ప్రచారవాహనం లోపల నుంచి పైకి వెళ్లేలా వెడల్పయిన మెట్లు, తమకు ఇరువైపులా సెక్యూరిటీ గార్డులు నిలిచేందుకు ఏర్పాట్లు, వాహనం చుట్టూ గుమికూడే ప్రజలను చూడగలిగేలా 360 డిగ్రీల కోణంలో తిరిగే సీసీ కెమెరాల సదుపాయంతో తయారు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో ఇలాంటి అధునాతన వాహనాల కోసం డిమాండ్ పెరిగింది. ప్రధానంగా అధికార డిఎంకె కూడా వాహనాలను సిద్ధం చేస్తోందని సమాచారం. బిజెపి కూడా పోటీలో ఉంది.

### దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

న్యూఢిల్లీ, దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యా÷-జడెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ధి పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు. 2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎలాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ ఎలాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు.

# బీజేపీకి 6 వేల కోట్లు.. ఎలక్టోరల్ బాండ్లలో సగం వాటా కమలం పార్టీదే




న్యూఢిల్లీ,సుప్రీంకోర్టు ప్రకారం ఎలక్ట్రిక్ బాండ్ల వివరాలు ఎన్నికల కమీషన్. ఈ వివరాలను ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. 13 బాండ్ల వివరాలను సాయంత్రం ఈసీకి ఎస్బీఐ అందించింది, 15న 5 గంటల్లోగా ఈ వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయి ఈసీని సుప్రీం లోడ్ చేసింది. ఇందులో భాగంగా సైట్‌కు ఒక రోజు ముందే వెబ్‌లో ఎన్నికల బాండ్ల డాటాను ఈసీ అప్‌లోడ్ చేసింది. 2019 ఏప్రిల్ 12 నుంచి 2024 జనవరి 24 మధ్య కాలంలో వెయ్యి రూపాయల నుంచి కోటి రూపాయల వరకు ఎస్బీఐ విక్రయించిన బాండ్ల వివరాలు ఇందులో ఉన్నాయి. రెండు భాగాలుగా బాండ్ల వివరాలు. ఒక భాగంలో ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన దాతలు, సంస్థల వివరాలు ఉన్నాయి. రెండో భాగంలో ఈ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలు. అయితే, ఇలా వివరంగా ఇవ్వడం వల్ల ఏ పార్టీకి ఎవరెవరు నిధులు ఇచ్చారు ? ఎన్ని నిధులు ఇచ్చారు? అనే వివరాలు వెల్లడి కాలేదు.

అత్యధికం బీజేపీకే

దేశంలోనే అత్యధికంగా అధికార భారతీయ జనతా పార్టీ రూ.60,60.5 కోట్లను ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అందుకుంది. ఎన్‌క్యాష్ చేసుకున్న బాండ్లలో దాదాపు 47% వాటా బీజేపీదే. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రూ.1600 కోట్లకుపైగా, కాంగ్రెస్ పార్టీకి రూ.1400 కోట్లకుపైగా నిధులు బాండ్ల ద్వారా అందాయి. కాగా, అన్ని పార్టీలకు ఆయా పార్టీల పేర్ల మీద ఎన్నికల బ్యాండ్‌లు అందగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలకు మాత్రం అధ్యక్షుల పేర్లతో బ్యాండ్‌లు అందాయి.

'లాటరీ కింగ్'వే ఎక్కువ బాండ్లు

ఎక్కువ ఎలక్టోరల్ బాండ్లను కోయంబత్తూరు కేంద్రంగా పని చేసే ఫ్యూచర్ గేమింగ్ అండ్ హెూటల్ సర్వీసెస్ సంస్థ కొనుగోలు చేసింది. పేర్లతో ఈ సంస్థ కేరళ, సిక్కిం తదితరాల్లో లాటరీ వ్యాపారం ఉంది. ఈ సంస్థ రూ.1,368 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. లాటరీ కింగ్‌గా పేరున్న మార్టిన్ శాన్‌టియాగో ఈ సంస్థకు యాజమాని. ఈడీపై మనీలాండరింగ్ సంస్థ ఆరోపణలతో ఈడీ విచారణ జరుపుతోంది.

వివరాల్లో ఎందుకు వ్యత్యాసం: కాంగ్రెస్

ఈసీ వెల్లడించిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలపై కాంగ్రెస్ పలు అనుమానాలను లేవనెత్తింది. దాతల వివరాల్లో 18,871 ఎంట్రీలు ఉండగా, బ్యాండ్‌లు అందుకున్న వారి వివరాల్లో 20,421 ఎంట్రీలు ఎందుకున్నాయని, ఈ వ్యత్యాసానికి కారణమేంటని కాంగ్రెస్ నేత అమితాబ్ దూబే ఎక్స్‌లో ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ల వినియోగం 2017లో ప్రవేశపెట్టగా ఇప్పుడు వెల్లడించిన వివరాల్లో 2019 ఏప్రిల్ నుంచే ఎందుకున్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

ఈసీ వినతిపై విచారణ

ఎలక్టోరల్ బాండ్ల మార్చి 11న సుప్రీంకోర్టు ఇచ్చిన కేసులో ఉత్తర్వులపై ఎన్నికల కమిషన్ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారించనుంది. ఇంతకుముందు ఎలక్టోరల్ బ్యాండ్‌లకు సంబంధించి సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్లను ఈసీ పెట్టాలని సుప్రీంకోర్టు మార్చి 11న ఈసీని ఆదేశించింది. అయితే, పారదర్శకత పాటించేందుకు గానూ ఈ డాక్యుమెంట్ల కాపీలను తమ వద్ద పెట్టుకోలేదని, కాబట్టి కోర్టుకు సమర్పించిన డాక్యుమెంట్లను తిరిగివ్వాల్సిందిగా సుప్రీంకోర్టును ఈసీ కోరింది.

# టమాట ధరలతో రైతుల విలవిల



రంగారెడ్డి,టమాటా ధరలు అమాంతం పడిపోవడంతో పంటపండించిన రైతులు నేలచూపులు చూస్తున్నారు. ఏటా వేసవి సీజన్‌లో ధరలు మండిపోగా ఇప్పుడు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పంట దిగుబడులుపెరగడంతో ధరలు అమాంతంగా పడిపోయాయి. రిటైల్ ధరలు కిలోకి 10 నుంచి 20 మధ్యన అమ్మాల్సి వస్తోంది. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.30 రూ.50 వరకు ధర పలికిన టమాట తమ దిగుబడి చేతికి పంట వచ్చే సరికి రూ. ధరలు పెద్దగా పలకడం లేదు. దీంతో పెట్టుబడి, కూలీ,రవాణా చార్జీలు కూడా గిట్టుబాటుకాని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సాగుచేసిన రైతులకు పడిపోయిన ధరలు అప్పులే మిగులుస్తున్నాయి. . రోజురోజుకు పడిపోతున్న ధరలను చూసి రైతన్నలు దిగాలు పడుతున్నారు. పండించిన పంట గిట్టుబాటు లేక పెట్టుబడి అప్పులు తీర్చేదెలా.. అన్న అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ నగర శివారు జిల్లాలో సంప్రదాయ పంటలతో పాటు కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో ఉద్యానవన, కూరగాయల సాగు కలిపి వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రతి ఎకరానికి రూ. 40 నుంచి 50వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ టమాటను స్థానిక అవసరాలకు ఆయా పట్టణాలతో పాటు హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లి ఇతర కూరగాయ హోల్‌సేల్ మార్కెట్‌కు తరలించి విక్రయిస్తుంటారు. రాష్ట్రంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి టమాటా దిగుమతి పెరగడం రైతుల పాలిట శాపంగా మారింది. స్థానికంగా టమాట సాగు చేసినప్పుడు, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయితే ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. స్థానికంగా పంటల సాగు తక్కువగా ఉన్నప్పుడు హోల్‌సేల్‌గా దాదాపు కిలో రూ.50 ధర పలికేది. అయితే ప్రస్తుతం స్థానికంగా రైతులు టమాట సాగు ఎక్కువ చేయగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో ధరలపై ప్రభావం చూపి నేలచూపులు చూస్తున్నాయి. కూరగాయల సాగును ప్రోత్సహిస్తామని చెబుతున్న ప్రభుత్వం గతంలో సబ్సిడీ విత్తనాలు, ఇతర సదుపాయాలకు కోత పెట్టింది. కనీసం స్థానిక కూరగాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతులపై ఆంక్షలు పెట్టి ఆదుకోవాలని కోరుతున్నారు.

# అక్రమార్కుల చౌక బియ్యం దందా



మహబూబ్‌నగర్,ఉమ్మడి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టపడడం లేదు. సంబంధిత అధికారుల వైఫల్యం.. ఉదాసీనతతో పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కుల జేబులను నింపుతోంది. మరోవైపు బియ్యం అక్రమార్కులకు రాజకీయ నేతల అండదండలు ఉన్నాయని.. అందుకే వారి జోలికి వెళ్లేందుకు పౌరసరఫరాలు..రెవెన్యూ.. పోలీసు అధికారులూ సాహసించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. లారీల్లో బియ్యాన్ని అక్రమంగా కర్ణాటక సరిహద్దు దాటిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ అనుమానం రాకుండా చిన్నచిన్న గ్రామాల మీదుగారేషన్ బియ్యాన్ని అక్రమంగా కర్ణాటకకు తరలిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. చాలా మంది లబ్దిదారులు రేషన్ బియ్యం తినడం లేదు. దీంతో ప్రతి నెలా బియ్యం మిగిలిపోతోంది. దీన్ని గ్రహించిన కొంతమంది డీలర్లు వారిని కలిసి బియ్యం తీసుకున్నట్లు వేలిముద్ర వేయాలని అందుకు కిలో బియ్యానికి రూ.8 నుంచి రూ.10 చొప్పున ఇస్తామని మాట్లాడుకుంటున్నారు. గోదాముల్లో దాచి పెట్టుకుని వాటిని రైస్‌మిల్లర్లు, దళారులకు కిలోకు రూ.15 చొప్పున విక్రయిస్తున్నారు. షాపుల్లో ఉండాల్సిన బియ్యం కంటే ఎక్కువగా ఉండడంతో అధికారులు ఆయా డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా అధికారులకు తెలియకుండానే హైదరాబాద్‌కు చెందిన పౌరసరఫరాల అధికారులు దాడులు నిర్వహించి కేసులు వేలాది క్వింటాళ్ల బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలనే డిమాండ్ బలంగా ఉంది. బియ్యం అక్రమ రవాణాలో గద్వాల కింగ్‌గా పేరొందిన ఓ మిల్లర్ విషయంలో అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మల్దకల్ నుంచి బీజ్వరం, పెంచికల్‌పాడు, రాయపురం, చింతకుంట మీదుగా కర్ణాటకలోని ఉంద్రాలు దొడ్డికు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.

# హస్తినలో కాంగ్రెస్ ఆశావహులు ప్రదక్షిణాలు




న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఆ పార్టీ రాష్ట్రంలోని 17 స్థానాల్లో ఇప్పటి వరకు కేవలం 4 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించగా.. మిగతా 13 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు జరుపుతోంది. ఈ నెల 18న (సోమవారం) ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశంలో తెలంగాణలోని మిగతా స్థానాలపై చర్చించనున్నట్టు తెలిసింది.ఈ క్రమంలో టికెట్లు ఆశిస్తున్న నేతలు ఢిల్లీలో పెద్దలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు నేతలు తమకు గతంలో ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ఆ మేరకు టికెట్ తమకే కేటాయించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి స్థానం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ స్థానం కోసం పరిశీలిస్తున్న పేర్లలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుమారుడు వంశీ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా, ఆ తర్వాత క్రమంలో మాజీ ఎంపీ సుగుణ కుమారి, యూత్ కాంగ్రెస్ నేత ఊట్ల వరప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. వివేక్ బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చిన సమయంలో తనతో పాటు తన కుమారుడికి కూడా టికెట్ ఇవ్వాలని షరతులు పెట్టగా.. అందుకు రాష్ట్ర నాయకత్వం అంగీకరించినట్టు తెలిసింది. వివేక్ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందగా.. ఇప్పుడు ఆయన కుమారుడు పెద్దపల్లి టికెట్ రేసులో ముందు వరుసలో ఉన్నారు.అయితే కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ రెండ్రోజుల క్రితం నిర్వహించిన ఓ సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నేతలు, ఆ నియోజకవర్గం పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు వంశీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినట్టు తెలిసింది. వెంకటస్వామి కుటుంబం నుంచి వివేక్, ఆయన సోదరుడు వినోద్ ఎమ్మెల్యేలుగా ఉండగా.. వారి సమీప బంధువు గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నారు. పార్టీలో స్థానిక కార్యకర్తలు ఇదే అంశాన్ని లేవనెత్తుతూ ఒకే కుటుంబం నుంచి ఎంతమందికి టికెట్లు ఇస్తారంటూ ప్రశ్నించినట్టు తెలిసింది.మరోవైపు రాష్ట్రంలోని దళిత జనాభాలో మాదిగ సామాజికవర్గం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు (పెద్దపల్లి, నాగర్‌కర్నూలు, వరంగల్) రెండు చోట్ల మాదిగ సామాజికవర్గానికి, ఒక చోట మాల లేదా మరే ఇతర దళిత సామాజికవర్గానికి అవకాశం కల్పిస్తుంటారు. వీటిలో నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసేందుకు మాల సామాజికవర్గానికి చెందిన మల్లు రవి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మాదిగ వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కూడా టికెట్ ఆశిస్తున్నారు.ఈ ఇద్దరిలో మల్లు రవికి టికెట్ కేటాయిస్తే.. పెద్దపల్లిలో అనివార్యంగా మాదిగ సామాజికవర్గానికి టికెట్ ఇవ్వాల్సి వస్తుంది. ఆ ప్రకారం వంశీకి బదులుగా సుగుణ కుమారి లేదా వరప్రసాద్‌లలో ఒకరికి టికెట్ ఇచ్చే అవకాశం ఉంటుంది. ఆ ప్రాంతానికి చెందిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కూడా వంశీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తనకు అవకాశం లభిస్తుందన్న ఆశతో వరప్రసాద్ ఢిల్లీలోని అధిష్టానం పెద్దల చుట్టూ తిరుగుతున్నారు.ఇదిలా ఉంటే.. వరంగల్ నియోజకవర్గం అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. గతంలో ఇక్కడ జరిగిమన బీఆర్ఎస్ అభ్యర్థి పసునూరు దయాకర్ 3.5 లక్షల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మారిన పరిణామాల నేపథ్యంలో పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ నెలకొందని ప్రచారం జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ ఈసారి వ్యూహాత్మకంగా జిల్లాలో పెద్ద నేతగా ఉన్న కడియం శ్రీహరి కుమార్తె డా. కావ్యను బరిలోకి దించింది. బీజేపీ ఈ స్థానం నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దించాలని చూస్తోంది. అయితే ఆయన్ను బీఆర్ఎస్ నేతలు దాదాపు కిడ్నాప్ చేసినట్టుగా హైదరాబాద్ తీసుకెళ్లడం, బీజేపీలో చేరతారా లేదా అన్న విషయంపై సందిగ్ధత ఇంకా కొనసాగుతోంది.మరోవైపు కాంగ్రెస్ పార్టీలో దొమ్మటి సాంబయ్యకు టికెట్ ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం సిఫార్సు చేస్తున్నట్టు తెలిసింది. అయితే జాతీయ స్థాయిలో కమ్యూనిస్టులతో ఉన్న పొత్తుల్లో భాగంగా వరంగల్ స్థానాన్ని తమకు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. పొత్తుల వ్యవహారం ఇంకా ఖరారు కానందున ఈ స్థానాన్ని అధిష్టానం ప్రస్తుతానికి పెండింగులో ఉంచింది. అయితే వరంగల్ నుంచి టికెట్ ఆశిస్తూ ఆ పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్న మాజీ మంత్రి తాటికొండ రాజయ్య ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. తొలుత రాష్ట్ర నాయకత్వాన్ని సంప్రదించగా.. అక్కణ్ణుంచి సానుకూల స్పందన రాకపోవడంతో నేరుగా ఢిల్లీకే వచ్చి కాంగ్రెస్ పెద్దలను కలిసేందుకు ప్రయత్నించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, కేసీ వేణుగోపాల్ వంటి నేతలను కలిసినట్టు తెలిసింది. అయితే రాష్ట్ర నాయకత్వం ఆమోదిస్తేనే పార్టీలో చేర్చుకుంటామని కాంగ్రెస్ పెద్దలు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ పరిస్థితుల్లో ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బస చేస్తూ కాంగ్రెస్‌లో చేరేందుకు పాట్లు, అగచాట్లు పడుతున్నారు.

# హంగ్ వస్తే మళ్లీ ఎలక్షన్.. అవిశ్వాసంతో పభుత్వం పడిపోయినా అంతే..



న్యూఢిల్లీ,మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ జమిలి ఎన్నికల (ఒకే దేశం-ఒకే ఎన్నికలు) సాధ్యాసాధ్యాలకు సంబంధించిన సమగ్ర నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు. గురువారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన కమిటీ సభ్యులు.. జమిలి ఎన్నికలపై 18,626 పేజీల సమగ్ర నివేదికను రాష్ట్రపతికి ప్రకటించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని దేశంలో నివేదించింది. ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాలపై గత సెప్టెంబర్‌లో కేంద్రప్రభుత్వం కోవింద్ ఆమోదం కమిటీని ఏర్పాటు చేసింది.

కోవింద్ కమిటీ కీలక సూచనలు

జమిలి ఎన్నికల నిర్వహణకు రెండంచెల సూచన. మొదట, లోక్‌సభ, తనిఖీల అసెంబ్లీలకు ఏక పోలింగ్ నిర్వహించాలి.

ఆ రోజుల్లో 1000గా మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి. నగరంలో కనీసం ఐదు ఆర్టికల్స్ రాజ్యాంగాన్ని సవరించాల్సి. అవి.. పార్లమెంట్' కాలవ్యవధికి సంబంధించిన రాజ్యాంగంలోని 83వ అధికరణం, లోక్‌సభ రద్దుకు సంబంధించిన 85వ అధికరణం, ధ్రువాల అసెంబ్లీల కాలవ్యవధికి సంబంధించిన 172వ అధికరణం, శాసనసభల రద్దుకు సంబంధించిన 174వ అధికరణం, రాష్ట్రపతి పాలనకు సంబంధించిన 356వ అధికరణాలను సవరించాల్సి ఉంటుంది.

-హంగ్ పార్లమెంట్ లేదా హంగ్ అసెంబ్లీ వస్తే కొత్తగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి.

-అవిశ్వాస తీర్మానం వంటి సందర్భాలు ఎదురైనప్పుడు కూడా మిగిలిన కాలవ్యవధికి గానూ కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి.

-కొత్త ఎన్నికలను మధ్యంతర ఎన్నికలుగానే నిర్వహించాలి.

-మధ్యంతర ఎన్నికల ద్వారా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పాలన కాలం మిగిలిన కాలవ్యవధి వరకు మాత్రమే ఉంటుంది. అంటే రెండేండ్లకు ఏదైనా సర్కారు కూలిపోతే, కొత్తగా నిర్వహించిన ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వం పదవీకాలం మూడేండ్లకే పరిమితమవుతుంది.

-లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థలు ఇలా.. ఈ మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలి. దీనికోసం రాజ్యాంగం 325 అధికరణంలో సవరణలు చేయవలసి ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్ర ఎన్నికల సంఘాలతో సంప్రదింపులు జరుపనున్నారు.

బలప్రదర్శన ఉంటుందా?

అవిశ్వాస తీర్మానం వంటి సందర్భాలు ఎదురై ప్రభుత్వం పడిపోతే, బల ప్రదర్శన ద్వారా మెజారిటీ చూపించుకొన్న పార్టీని ప్రభు త్వ ఏర్పాటుకు ఇప్పటిదాకా ఆహ్వానిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. అవిశ్వాస తీర్మానం వంటి సందర్భాలు ఎదురైనప్పుడు కూడా మిగ తా కాల వ్యవధికి గానూ కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. అంటే, అవిశ్వాస తీర్మానంలో ప్రభుత్వం పడిపోతే, బలప్రదర్శన అనేది ఇకపై ఉండబోదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఎన్ని పార్టీలు మద్దతిచ్చాయి?

191 రోజుల పాటు జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ అధ్యయనం చేసింది. పలు రంగాల నిపుణులతో విస్తృతమైన సమావేశాలు నిర్వహించారు. జమిలిపై అభిప్రాయాలను తెలుపాలంటూ 62 రాజకీయ పార్టీలను కమిటీ కోరగా.. 47 పార్టీలు తమ అభిప్రాయాలు తెలిపాయి. ఇందులో బీజేపీ, అన్నాడీఎంకే వంటి 32 పార్టీలు జమిలికి మద్దతిచ్చాయి. కాంగ్రెస్, ఆప్, సీపీఎం వంటి 15 పార్టీలు వ్యతిరేకించాయి. బీఆర్ఎస్, ఎన్సీపీ, జేడీఎస్, ఆర్జేడీ, టీడీపీ, వైసీపీ వంటి మరో 15 పార్టీలు స్పందించలేదు. వందలాది మంది ప్రజల నుంచి కూడా కమిటీ సలహాలు, సూచనలు కోరగా.. 21,558 స్పందనలు వచ్చాయి. వీరిలో 81 శాతం మంది ఏకకాల ఎన్నికలను సమర్థించారు.

కమిటీ ఎప్పుడు ఏర్పడింది? సభ్యులు ఎవరు?

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తాత్కాలిక గత సెప్టెంబర్ 2న ఈ కమిటీని కేంద్రం నియమించింది. కేంద్ర కమిటీ హెూంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాన్నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం నియమించిన మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్‌లో కమిషనర్ కమిషనర్. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్, కమిటీ కార్యదర్శిగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రకు బాధ్యతలు అప్పగించారు.

ఏడు దేశాలపై అధ్యయనం

దక్షిణాఫ్రికా, స్వీడన్, బెల్జియం, జర్మనీ, జపాన్, ఇండోనేషియా, ఫిలిప్పిన్స్ దేశాల్లో ఏకకాల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నివేదికను సమర్పించే ముందు కమిటీ సభ్యులు ఆయా దేశాల్లో ఎన్నికల నిర్వహణ తీరుపై లోతైన విశ్లేషణ జరిగింది.

'లా కమీషన్' నివేదిక కూడా..

'ఒకే దేశం ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపుగా సిద్ధం చేసినట్టు సమాచారం. త్వరలోనే న్యాయశాఖకు ఈ నివేదికను సమర్పించనున్నట్టు తెలుస్తున్నది. కాగా, 'జమిలి'పై కోవింద్ కమిటీ లా కమీషన్ అభిప్రాయాన్ని కోరగా.. ఏకకాల ఎన్నికల నిర్వహణను లా కమిషన్ సమర్థించినట్టు సమాచారం.

ఎన్నికల సంఘం నివేదిక కూడా..

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన అనంతరం 1967 వరకూ నాలుగు మార్లు దేశంలో ఏకకాల ఎన్నికలు జరిగాయి. అయితే, ప్రభుత్వాలు మధ్యలో కూలిపోవడం వంటి కారణాలతో లోక్‌సభ, వివిధ ఎన్నికల అసెంబ్లీలకు జరిగే ఎన్నికల తేదీల్లో మార్పులు వచ్చాయి. ఏకకాల ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై 2015లో ఎన్నికల సంఘం (ఈసీ) కూడా ఒక నివేదికను దేశంలో సమర్పించింది. జమిలి ఎన్నికలకు ఈసీ మద్దతు ప్రకటించింది. అయితే, ఈ ప్రతిపాదనను ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి.

జమిలి ఎన్నికలకు మద్దతు ఎందుకంటే?

జమిలి ఎన్నికలు దేశాభివృద్ధిని, సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తాయని కోవింద్ కమిటీ నివేదికలో అభిప్రాయపడింది. ఏకకాల ఎన్నికలు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి, భారత జాతి ఆకాంక్షలు సాకారమవ్వడానికి సహకరిస్తుంది. తరుచూ ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వ పాలన కుంటుపడుతుందన్న కమిటీ.. పాలసీల అమల్లో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో దేశ ఆర్థిక ప్రగతికి ఓ విధంగా గొడ్డలిపెట్టుగానే మారుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణాల వల్లే ఏకకాల ఎన్నికలను ఏకగ్రీవంగా మద్దతు ఇస్తున్నట్లు వివరించింది.

# యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణ పై బదిలీ వేటు

యాదాద్రి:యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణ రావుపై ప్రభుత్వం బదిలీ వేటువేసింది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో ఆలయ ఈవో రామకృష్ణ ప్రొటోకాల్ పాటించలేదన్న ఆరోపణలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ బదిలీ చేసింది..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్ల అమర్యాదగా వ్యవహరించడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చే సమయంలో మిగతా మంత్రుల కంటే కాస్త తక్కువ ఎత్తున్న స్టూల్‌పై డిప్యూటీ సీఎంను కూర్చోబెట్టారు. దీంతో ఉపముఖ్యమంత్రికి అవమానం అంటూ పెద్ద ఎత్తున దుమారం రేపింది. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం స్పందించారు.అవమానం లాంటిది ఏమీ లేదని%ా% తానే కింద కూర్చున్నానని చెప్పుకొచ్చారు. అయినా నష్ట నివారణ చర్యల్లో భాగంగా ఆలయ ఈవోపై చర్యలు తీసుకున్నారు. యాదాద్రి ఈవోగా భాస్కర్ రావును నియమిస్తూ



ఉత్తర్వులు జారీ చేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com